మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :151 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 28-10-2024 పేజీలు :4 వెల : 2రూ

# మెట్రో విస్తరణకు గ్రీన్ సిగ్నల్..






**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ మహా నగరంలో మెట్రో విస్తరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. మరో వైపు ఇంటర్నల్.. ఔటర్ రింగ్ రోడ్లు, ఎలివేటేడ్ కారిడార్స్.. ఇలా ఒకటా రెండా ఎన్నెన్నో సరికొత్త ప్రాజెక్టులు పట్టాలెక్కాయి. ఆ కోవలో ఇప్పుడు మరిన్ని బిగ్ ప్రాజెక్ట్సను టేకప్ చేసింది %ఎవీణూ%. బేగంపేట, హకీంపేట డిఫెన్స్ ఎయిర్‌పోర్టుల్లో అండర్ పాస్ టన్నెల్స్ ప్రణాళికలు సిద్దం%ఔ%మార్పు నినాదంతో పవర్‌లోకి వచ్చిన రేవంత్ సర్కార్.. ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో తన మార్క్ చాటుకుంటోంది. ఇటీవలే కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి ఐదు అండర్ పాస్ ఫ్లై ఓవర్లు, కేబీఆర్ పార్క్ చుట్టూ రేడియల్ రోడ్ల విస్తరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక హైదరాబాద్‌కు తెలంగాణ జిల్లాలకు రోడ్ కనెక్టివిటీని పెంచేలా ఇప్పటికే %యాఎ%1 రాజీవ్ రహదారి, %చీఎ%44పై ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోంది.

ఐతే ఆ రెండు హైవేలపై నిర్మిస్తోన్న ఎలివేటెడ్ కారిడార్ల వల్ల బేగంపేట, హకీంపేట ఎయిర్ పోర్టుల నిర్వహణ సహా ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం వుంది. పరిష్కారంగా మారంగా అండర్ టన్నెల్స్ నిర్మాణాలకు సిద్ధమైంది హెచ్ఎండీఏ. ఇప్పటికే ప్రణాళికలు సిద్ధ చేసినట్లు కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. బేగంపేట ఎయిర్‌పోర్ట్ దగ్గర దాదాపు 600 మీటర్ల పొడవున అండర్ టన్నల్ తవ్వి, ఎలివేటెడ్ కారిడార్ కు కనెక్ట్ చేస్తారు. ఈ ప్రాజెక్టుకు వ్యయం అంచనా 1580 కోట్లు. ఈ మొత్తం ఎలివేటర్ కారిడార్ కోసం దాదాపు 73 ఎకరాలు అవసరం. అందులో ఇప్పటికే 55.85 ఎకరాలు డిఫెన్స్ ల్యాండ్, 8.41 ఎకర్స్ ప్రైవేట్ ల్యాండ్ ను కేటాయించారు. ఇక రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు కనెక్ట్ చేస్తూ హకీంపేట డిఫెన్స్ ఏయిర్‌పోర్ట్‌లో అండర్ టన్నల్ పాసింగ్‌కు ప్రణాళికలు చేసింది %ఎవీణూ%. దాదాపు 400 మీటర్ల పొడవున నిర్మించే అండర్ టర్నల్ ప్రాజెక్ట్ వ్యయ అంచనా 2232 కోట్లు. కావాల్సిన భూమి 197 ఎకరాలు. ఇందులో 113 ఎకరాలు డిఫెన్స్ ల్యాండ్.. మరో 83 ఎకరాలు ప్రయివేట్ ల్యాండ్ అవసరమని నిర్ణయించారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ కరీంనగర్ కు వెళ్లే హైవేకు కనెక్టివిటీ కానుంది. అదీ సంగతి. దూరం-బారం తగ్గిస్తూ ప్రజలకు ప్రయాణాన్ని సులభతరం చేయడం సహా అభివృద్ధికి వారధిగా సరికొత్త ప్రాజెక్టులు హైదరాబాద్‌కు ఐకాన్‌గా నిలవబోతున్నాయి.

# చిత్ర విచిత్రమైన కార్లు..



**నమస్తే హైదరాబాద్ :** సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ప్రతీ ఒక్కరికీ ఆనంద్ మహీంద్ర గురించి తెలిసే ఉంటుంది. మహీంద్రా గ్రూప్ అధినేతగా ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్‌గా ఉంటారు. ప్రపంచంలో ఎక్కడ ఎలాంటి ఆసక్తికర విషయాలు జరిగినా వాటిని వెంటనే సోషల్ మీడియా వేదికగా పంచుకుంటారు. తాజాగా ఇలాంటి ఓ ఇంట్రెస్టింగ్ వీడియోను నెటిజన్లతో షేర్ చేసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన సుధాకర్ అనే వ్యక్తి కొన్నేళ్లుగా వెరైటీ కార్లను తయారు చేస్తున్నారు. ఈ వాహనాలతో ఆయన ఓ మ్యూజియంను సైతం ఏర్పాటు చేశారు. పెన్సిల్, షూ, షార్ప్‌నర్, పిజ్జా.. ఇలా రకరకాల ఆకారాల్లో కార్లను తయారు చేసి ఏకంగా గిన్నిస్ రికార్డులో సైతం చోటు దక్కించుకున్నారు సుధాకర్. తాజాగా ఇయనపై ఆనంద్ మహీంద్ర దృష్టిపడింది. ఇందులో భాగంగా ఈ మ్యూజియంకు సంబంధించి వివరాలతో కూడిన వీడియోను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ వెరైటీ కార్లను చూసిన దేశ ప్రజలు ఫిదా అవుతున్నారు. ఈ వీడియోను షేర్ చేసిన ఆనంద్ మహీంద్ర ఆసక్తికరమైన క్యాప్షన్‌ను జోడించాడు.

# జాగ్రత్తగా ఉండండి..



**నమస్తే హైదరాబాద్ :** డిజిటల్ అరెస్ట్' మోసంపై దేశప్రజలను ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. ఫోన్‌లో బెదిరించి ఏ ప్రభుత్వ సంస్థ డబ్బు అడగదన్నారు. ఇలాంటి మోసాలకు పాల్పడే వ్యక్తులు పోలీసులు, సీబీఐ, ఆర్‌బీఐ లేదా నార్కోటిక్స్ అధికారులుగా నటిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి ఫేక్ కాల్స్ పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ సూచించారు. తప్పుడు మోసాలకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదలి పెట్టేదీ లేదని ప్రధాని తెలిపారు. ఆదివారం(అక్టోబర్ 27) 'మన్ కీ బాత్' 115వ ఎపిసోడ్‌లో 'డిజిటల్ అరెస్ట్' మోసం ఎలా జరుగుతుందో ప్రధాని మోదీ సవివరంగా వివరించారు. దేశంలో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. మీపై కేసులు నమోదయ్యాయి. సీబీఐ అధికారులు అరెస్ట్ చేయడానికి వస్తున్నారంటూ బెదిరిస్తున్నారు. మీపై ఉన్న కేసులు మాఫీ కావాలంటే డబ్బులు ఇవ్వాలంటూ .. బ్యాంకు స్టేట్మెంట్స్, ఓటీపీలు రాబట్టి%ఔ% అకౌంట్‌లో ఉన్న డబ్బును కొట్టేస్తున్నారు. ఇందులో మొదటి దశ మీ వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడం. రెండవ దశ భయం వాతావరణాన్ని సృష్టించడం, మూడవది సమయం పేరుతో ఒత్తిడి. దీంతో ప్రజలు చాలా భయపడతారు. వారు ఆలోచించి, అర్థం చేసుకునే శక్తిని కోల్పోతారు. వయో వర్గాల వారు ఈ రకమైన మోసానికి గురవుతున్నారు. సమాజంలోని అన్ని వర్గాల వారు కష్టపడి సంపాదించిన డబ్బును పోగొట్టుకున్నారు. ఎవరికైనా ఇలాంటి కాల్ వస్తే భయపడవద్దని ప్రధాని మోదీ దేశప్రజలను కోరారు. ఇటువంటి సందర్భాలలో డిజిటల్ భద్రతకు మూడు దశలు ఉన్నాయని గుర్తు చేశారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్ చాలా వరకు ఆపివేయండి, ఆలోచించండి. వీలైతే, స్క్రీన్‌షాట్‌లు తీసుకోండి, కాల్స్ రికార్డింగ్ చేయండి. ఏ ప్రభుత్వ సంస్థ కూడా ఫోన్ ద్వారా బెదిరింపులు చేయదు, డబ్బు డిమాండ్ చేయదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇలాంటి మోసాలను అరికట్టేందుకు నేషనల్ సైబర్ హెల్ప్‌లైన్ 1930కి కాల్ చేయాలని ప్రజలను కోరిన ప్రధాని, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇలాంటి కేసులను నమోదు చేసి పోలీసులకు, సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీలకు

2లో

# హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం.



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఓ బాణసంచా దుకాణంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. అబిడ్స్ పరిధిలోని బొగ్గులకుంటలో ఉన్న ఓ బాణసంచా దుకాణంలో చెలరేగిన మంటలు.. పక్కనే ఉన్న హోటల్‌లకు వ్యాపించాయి. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. అగ్ని ప్రమాదానికి సంబంధించిన విషయం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, అధికారులు.. సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. దీపావళి పండగ సీజన్.. పైగా ఆదివారం కావడంతో జనం రోడ్లపైకి వచ్చి షాపింగ్‌లు చేస్తున్న వేళ.. ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో అక్కడ ఉన్నవారు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. భారీ ఎత్తున ఎగిసిపడుతున్న మంటలను ఆర్పేందుకు 5 ఫైరింజన్లను రప్పించారు. మంటల ధాటికి అక్కడే ఉన్న వాహనాలు దగ్ధం అయ్యాయి. స్థానికంగా ఉన్న దేవాదాయశాఖ కార్యాలయానికి సమీపంలోనే ఈ అగ్ని ప్రమాదం జరిగింది.

# అది ఫాంహౌస్ కాదు..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం ఉదయం నుంచి మీడియాలో సోషల్ మీడియాలో.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఇంట్లో జరిగిన పార్టీ వ్యవహారం సంచలనం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ వ్యవహారం ఉదయం నుంచి రకరకాల వార్తలు వైరల్ అవుతున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు స్పందిస్తుండగా.. ఈ వ్యవహారంపై కేటీఆర్ స్పందించారు. "అది ఫామ్‌హౌస్ కాదు.. అది నా బావమరిది రాజ్ పాకాల ఉంటున్న ఇల్లు. అది ఫ్యామిలీ ఫంక్షన్. అసలు రేవ్ పార్టీ అంటే తెలుసా.. వృద్ధులు, చిన్నపిల్లలు కూడా అక్కడ ఉన్నారు. రేవ్ పార్టీ అని చెప్పి కొందరు పైశాచిక ఆనందం పొందుతున్నారు." అంటూ కేటీఆర్ క్లారిటీ ఇచ్చారు. ఉదయం నుంచి మీడియాలో, సోషల్ మీడియాలో రకరకాలుగా ప్రచారం అవుతున్న వార్తల్లో నిజాలు లేవంటూ కేటీఆర్ ఖండించారు. పార్టీ జరిగింది ఫామ్ హౌస్ కాదని.. అది తన బావమరిది రాజ్ పాకాల ఇల్లని స్పష్టం చేశారు. మరోవైపు.. అది రేవ్ పార్టీ అంటూ చాలా మీడియాలు, సోషల్ మీడియాలు ప్రచారం చేస్తున్నాయనన్న కేటీఆర్.. అది పూర్తిగా ఫ్యామిలీ ఫంక్షన్ అని కేటీఆర్ క్లారిటీ ఇచ్చారు. స్వయంగా తన భార్య తమ్ముడైన రాజ్ పాకాల.. ఇటీవలే గృహప్రవేశం చేసుకున్నాడని.. ఆ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులను పిలిచి ఇంట్లో పార్టీ ఇచ్చినట్టుగా కేటీఆర్ వివరించారు. అదోక రేవ్ పార్టీ అని.. అందులో మహిళలు, పురుషులు పాల్గొన్నారంటూ రకారకాల వార్తలు ప్రచారం చేశారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అయితే.. ఆ పార్టీలో కుటుంబసభ్యులతో పాటు దగ్గరి స్నేహితులు పాల్గొన్నారని.. అందులో 4 ఏళ్ల చిన్న పిల్లల నుంచి 70 ఏళ్ల వృద్దులు కూడా పాల్గొన్నారని వివరించారు. అందులో స్వయంగా తన అత్తమ్మ కూడా ఉన్నారని కేటీఆర్ వివరించారు. రాజకీయంగా తనకు సమాధానం చెప్పే పరిస్థితిలో కాంగ్రెస్ లేదని.. తమను రాజకీయంగా ఎదుర్కోలేకనే.. తమ బంధువులపై కుట్రలు చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్

2లో

## మూసీ నిర్వాసితులకు మరో
# శుభవార్త



**నమస్తే హైదరాబాద్ :** మూసీ నిర్వాసితులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరో శుభవార్త వినిపించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా.. మూసీని ప్రక్షాళన చేసి పునరుజ్జీవింపజేస్తామని సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రభుత్వ పెద్దలంతా చెప్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో.. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను అక్కడి నుంచి తరలించటం ఇప్పుడు ప్రభుత్వం ముందున్న అతిపెద్ద టాస్క్‌గా మారింది. అటు నిర్వాసితులు, ఇటు ప్రతిపక్షాలు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో.. నిర్వాసితులకు డబులు బెడ్ రూం ఇండ్లు ఇస్తామని.. ఖర్చులకు గానూ 25 వేలు కూడా ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అయితే.. ఇప్పటికే కొందరు డబుల్ బెడ్ రూం ఇండ్లలోకి వెళ్లినట్టు ప్రభుత్వం చెప్తుండగా.. మిగతా వారు ఇంకా ఒప్పుకోకపోవటం గమనార్హం. అయితే.. మూసీ నిర్వాసితుల కోసం అవసరమైతే.. రేసింగ్ కోర్టు, అంబర్ పేట పోలీస్ బెటాలియన్‌ను శివార్లలోకి తరలించి అక్కడ.. డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించగా.. ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. మూసీకి సమీపంలోనే.. అన్ని వసతులతో కూడిన రెసిడెన్షియల్ టవర్స్ నిర్మించి.. నిర్వాసితులకు అందిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం(అక్టోబర్ 27న) రోజున హైటెక్ సిటీలో నిర్వహించిన ఓ ప్రాపర్టీ షోకు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి విక్రమార్క.. తెలంగాణ ప్రభుత్వం మూసీ సుందరీకరణపై కట్టుబడి ఉందని.. ఇందులో భాగంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. ఈ

2లో

# జాగ్రత్తగా ఉండండి..

తెలియజేయాలని తెలిపారు. జాబ్స్, లోన్స్, కొరియర్ పేరిట వచ్చే ఫ్రాడ్‌కాల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ సూచించారు.

# అది ఫాంహౌస్ కాదు..

నిరంతరాయంగా పోరాటం చేస్తుందన్నారు. తాము ఉద్యమంలో అడుగుపెట్టిన రోజే.. చావుకు తెగించి వచ్చామన్నారు. ఇలాంటి కుట్రలకు తాము భయపడమన్నారు. ఒక కుటుంబం.. తమ బంధువులతో కలిసి దావత్ చేసుకోవడమే తప్పు అంటున్నారని మండిపడ్డారు.

# మూసీ నిర్వాసితులకు మరో గుడ్‌న్యూస్..

క్రమంలోనే మూసీ నిర్వాసితుల కోసం నదికి సమీపంలోనే రెసిడెన్షియల్ టవర్స్ నిర్మిస్తామని ప్రకటించారు. ప్రభుత్వమే నిర్మించే ఈ రెసిడెన్షియల్ టవర్స్‌లో అన్ని రకాల సౌకర్యాలు ఉంటాయని పేర్కొన్నారు. వీటితో పాటు.. మూసీ నిర్వాసితుల పిల్లలు చదువుకునేందుకు పాఠశాలల ఏర్పాటు, మహిళాలకు స్వయం సహాయక సంఘాలు, చిన్న తరహా వ్యాపార అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.ఇదిలా ఉంటే.. మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను ఇబ్బందులు పెడుతోందంటూ.. ప్రతిపక్ష పార్టీ గగ్గోలు పెడుతున్నాయని భట్టి విమర్శించారు. ఉన్న ఇంటిని లాక్కొని.. వేరే దగ్గర ఇళ్లు ఇస్తామంటున్నారంటూ.. నిర్వాసితులను ఆందోళనకు గురి చేస్తున్నారంటూ భట్టి విక్రమార్క మండిపడ్డారు.

# తెలంగాణ రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని తీసుకురావాలి

స్వేరో నెట్వర్క్ జాతీయ మహాసభకు బయలుదేరిన స్వేరో నాయకులు




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 27: తెలంగాణ రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని తీసుకురావాలనే డిమాండ్ తో సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో ఆదివారం స్వేరో నెట్వర్క్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ మహాసభకు గురుకుల తల్లిదండ్రుల కమిటీ ఆద్వర్యంలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పిపిఎల్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నరసయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం లో నూతన విద్య విధానాలు తీసుకు రావలన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల కు నిరుద్యోగ సమస్య పరిష్కారం దిశగా బిజినెస్ రంగంలో ముందుకు వచ్చే విధంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యార్థులకు పాఠశాలల్లో నాణ్యమైన భోజనము, విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సభకు తరలి వెళ్లిన వారిలో స్వేరో నెట్వర్క్ జిల్లా అధ్యక్షులు బొల్లికొండ వీరస్వామి జిల్లా కార్యదర్శి సిహెచ్ లక్ష్మణ్ పి పి ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి రాములు రాష్ట్ర జాయింట్ కార్యదర్శి దాసరి శ్రీను ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండగడుపుల ఎల్లయ్య,జిల్లా మహిళా కార్యదర్శి సునీత,లక్ష్మీ పాండు,శ్రీను, ఉప్పల్లయ్య,దనమ్మ,సునీత,కనకతార,సంధ్య,సుజాత,యాదమ్మ, రత్నకుమారి,నాగమ్మ,నాగమ్మ,జంయ్య,శైలజ తదితరులు వెళ్లారు.

# నాపై అసత్య ఆరోపణలు చేయడం తగదు- వెంపటి వివోఏ దుబ్బాక విజయలక్ష్మి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 27: తుంగతుర్తి మండలం వెంపటి సంఘ బంధం వివోఏ దుబ్బాక విజయలక్ష్మిపై శనివారం అదే సంఘం బంధానికి చెందిన సంఘం సభ్యులు అసత్య మాటలు చెబుతూ వెలుగు ఆఫీస్ కార్యాలయంలో నిరసన తెలియపరచడం దారుణమని దుబ్బాక విజయలక్ష్మి అన్నారు ఆదివారం ఆమె మాట్లాడుతూ 2021 ,22 సంవత్సరంగాను ఒక మారు 2 లక్షల రూపాయలు మరొకరు ఒక లక్ష 82 వేల రూపాయలు లతో కలిపి సుమారు 414000 రూపాయలు బ్యాంక్ అకౌంట్ లో కమిషన్ రూపంలో వచ్చిందని తెలిపారు. 3 లక్షల 8 2వేల రూపాయలను సభ్యులకు పంపిణీ చేసినట్టు మిగతావి బ్యాక్ అకౌంట్లో ఉన్నట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం కొనుగోలు కేంద్రం ప్రారంభించే ముందు కావాలని నాపై కుట్రపన్ని ఆరోపణ చేస్తున్నారు. ఇందులో ఏ మాత్రం నిజం లేదని తెలిపారు. ఆదివారం రోజున వెంపటి గ్రామంలోని గ్రామ పంచాయతీ నందు సంఘ సభ్యులతో సమావేశం ఏర్పరిచి, నూతన సభ్యులతో కలిసి పని చేయడం కోసం ఒప్పందం కుదురుచుకున్నట్టు తెలిపారు. కావాలని కొంతమంది అసత్య ఆరోపణలు చేయడం తగదు. మండలాధికారులు జరిపే ఎటువంటి విచారణ కోసమైనా సిద్ధంగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

# బోనగిరి చంద్రయ్య చిత్రపటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్.



దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలంలో కోలుకొండ గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసి డైరెక్టర్ బోనగిరి యాకస్వామి వారి తండ్రి బోనగిరి చంద్రయ్య గత కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకుని ఆదివారం. చంద్రయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్.

ఈ సందర్భంగా. యాకస్వామి మరియు కుటుంబ సభ్యులను శ్రీకాంత్ గౌడ్ పరామర్శించారు. శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో. జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ గౌడ్, మండల నాయకులు ఎండి కాశీం. కన్న రామ్మూర్తి, బొట్టు ఇంద్రస్వామి, మాసంపల్లి సతీష్, నలుగురి పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు నేతలను దూరం చేసిన ఒక హత్య.



జగిత్యాల కాంగ్రెస్ లో విభేధాలు మరింత ముదిరిపోయాయి. నిన్నటి వరకు అంతర్గతంగా జరిగే గ్రూపు తగాదాలు ఇప్పుడు రోడ్డుమీద పడ్డాయి. కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్య నేపధ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ల మధ్య మరింత గ్యాప్ ఏర్పడింది. అంతేకాకుండా ఈ హత్యకు రాజకీయాల కుట్ర కు సంబంధం ఉందంటూ జీవన్ రెడ్డి సంచలన కామెంట్ చేశారు. అయితే జీవన్ రెడ్డికి గట్టి కౌంటర్ ఇచ్చారు సంజయ్ కుమార్.జగిత్యాల స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల వరకు ఇద్దరూ నేతలు ప్రత్యర్థులు. నాలుగు నెలల క్రితం సంజయ్ కుమార్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇక, అప్పటి నుండి అధిష్టానం తీరుపైనా జీవన్ రెడ్డి గుర్రుగా ఉన్నారు. ఐదు రోజుల క్రితం జాబితా పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత గంగారెడ్డి దారుణ హత్యకు గురి అయ్యారు. ఫిరాయింపు ల కారణంగానే ఈ హత్య జరిగిందంటూ జీవన్ రెడ్డి అరోపించారు. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న నేతలే ఇప్పుడు కాంగ్రెస్ నేతలుగా మారారని విమర్శలు చేశారు జీవన్ రెడ్డి. అంతేకాకుండా ఈ హత్యకు పరోక్షంగా ఎమ్మెల్యే హస్తం ఉందనే జీవన్ రెడ్డి అనుచరులు అరోపించారు. ఇదిలావుంటే, పార్టీ ఫిరాయింపుల పైనా అధిష్టానానికి లేఖ రాశారు జీవన్ రెడ్డి. ఫిరాయింపుల రాజకీయాన్ని ఒప్పుకునేది లేదంటూ ఖరాఖండీగా చెబుతున్నారు. అయితే సంజయ్ కూడా జీవన్ రెడ్డికి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. ఎవరిది గాంధేయ కుటుంబమో, ఎవరు హత్యలు చేసే కుటుంబమో జగిత్యాల ప్రజలందరికీ తెలుసునని గుర్తు చేస్తున్నారు. ఫిరాయింపుల గురించి మాట్లాడే అర్హత జీవన్ రెడ్డికి లేదని విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని బదనం చేయకుండా జగిత్యాల ప్రజలకి ఏం చేయాలో అలోచించాలని సూచిస్తున్నారు. ఇప్పటికే జగిత్యాలలో కాంగ్రెస్ రెండు వర్గాలుగా చీలి పోయింది. కొంతమంది జీవన్ రెడ్డి వర్గంలో ఉండగా, మరికొంత మంది సంజయ్ కుమార్ వర్గం గా ఉంటున్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో జగిత్యాల కాంగ్రెస్ లో విభేదాలు సద్దుమణిగే అవకాశాలు కనబడడం లేదు.జగిత్యాలలో స్వపక్ష నేతకే ప్రత్యర్థులుగా మారిపోయారు. ఈ ఇద్దరూ నేతలు జగిత్యాలలో పట్టు సాధించేందుకు ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నారు. నామినేట్ పోస్టులలో తమ వర్గం వారికే అవకాశం కోసం పావులు కదిపారు. మొన్నటివరకు అంతర్గతంగా ఉన్న విభేదాలు అన్ని ఇప్పుడు రోడ్డుమీద పడేశాయి. అధిష్టానం జీవన్ రెడ్డి కి నచ్చజెప్పిన వెనకకి తగ్గడం లేదు. జగిత్యాల రాజకీయాలు కూడా అధిష్టానానికి తలనొప్పి గా మారిపోయాయి. ఈ నేతల విభేదాలు ఏ స్థాయి వరకు వెళ్తాయో వేచి చూడాల్సిందే..

# మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే ప్రజలు తిరగబడతారు.



బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగదని కాంగ్రెస్ నేతలు తేల్చి చెప్పారు. దమ్ముంటే మూసి ప్రక్షాళనపై చర్చకు రావాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని అడ్డుకుంటే ప్రజలు తిరగబడతారని వారు హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ పునర్జీవనానికి మద్దతుగా అడ్డగూడూరు మండలం మానాయికుంట వద్ద కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్రను నిర్వహించింది. ఈ యాత్రలో భువనగిరి పార్లమెంటుసభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు మందుల సామేల్, వేముల వీరేశం పాల్గొన్నారు. వేలాది మందితో కలిసి మానాయకుంట నుంచి మూసీ బ్రిడ్జి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మూసీ ప్రక్షాలను కొనసాగించాలని ప్లకార్డులతో రైతులు ర్యాలీలో పాల్గొన్నారు.మూసీ నదిలో కలిసే వ్యర్థాలు, కలుషితాలతో పరివాహక ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లుగా అధికారంలో ఉండి బీఆర్ఎస్ మూసీ ప్రక్షాళన చేయలేదని.. ఇసుక ప్రక్షాళన మాత్రమే చేశారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఎవరు అడ్డుపడిన మూసీ ప్రక్షాళన మాత్రం ఆగదని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. మూసీ పునర్జీవంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలని పిలుపు ఇచ్చారు.మురికి కూపం నుంచి రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం చేస్తుంటే, ప్రతిపక్షాలు మురికి ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. రాజకీయ స్వార్థంతో ప్రతిపక్షాలు మూసీ పునర్జీవం ను రాజకీయం చేయడం సరికాదని అన్నారు. మూసీ పునర్జీవనంపై ప్రజల మద్దతు కోసం పెద్ద ఎత్తున సదస్సులు నిర్వహిస్తామని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. లక్ష మంది రైతులతో బహిరంగ సభలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ నేతలు ఇక్కడనేమో రాజకీయం , ఢిల్లీలో గొప్పలు చెప్తున్నారని ఎంపీ చామల అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది.. మూసీ ప్రక్షాళన కాదు.. ఇసుక ప్రక్షాళన అని ఎమ్మెల్యే మందుల సామేల్ విమర్శించారు. మూసీ ప్రక్షాళన అడ్డుకుంటే ప్రతిపక్ష పార్టీలపై తిరగబడతామని ఆయన హెచ్చరించారు. మూసీ నదిని ప్రక్షాళన చేయకుండా బీఆర్ఎస్ నేతలు ఇసుకతో కోట్లకు పడగలెత్తారని ఆరోపించారు. రాజకీయ స్వార్థంతో ప్రతిపక్షాలు మూసీ ప్రక్షాళనలను రాజకీయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

# నిజంగా నీకు సెల్యూట్ అన్నా..





ఒడిశాలో ఇటీవల దానా తుఫాన్ బీభత్సం సృష్టించింది. తుఫాన్ కారణంగా 14 జిల్లాల్లో భారీ వరదలతో 35 లక్షల మంది ప్రజలు ప్రభావితమైనట్టు ప్రభుత్వం ప్రకటించింది. వరదల కారణంగా దాదాపు 5 వేల 840 ఇళ్లు దెబ్బతిన్నాయని.. లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. ఇళ్లు కోల్పోయిన వారికి ఈసారి శాశ్వత పరిష్కారం చూపి దశల వారీగా శాశ్వత ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. సహాయక శిబిరాల్లో ఉన్న వారికి ఆహారం, ఇతర అవసరమైన వస్తువులను అధికారులు అందజేస్తున్నారు.మరోవైపు కేంద్రాపడా జిల్లాలోని మారుమూల గ్రామంలో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళను ఆస్పత్రికి తరలించాల్సి ఉండగా.. వర్ష బీభత్సానికి రాకపోకలు జరిపే అవకాశం లేకపోవడంతో బాధితురాలి ఇంటి వరకు అంబులెన్స్ వెళ్లలేకపోయింది. ఈ క్రమంలో అంబులెన్స్ డ్రైవర్.. విపత్కర పరిస్థితుల్లోనే మహిళ ఇంటి వరకు వెళ్లి.. 2 కిలో మీటర్లు కాలినడకన మోసుకొచ్చి అంబులెన్స్ వద్దకు చేర్చాడు. అనంతరం అత్యవసర చికిత్స అందించి.. ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. కాగా అంబులెన్స్ డ్రైవర్ చేసిన గొప్ప పనికి.. అందరూ అతడ్ని కొనియాడుతున్నారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట





నమస్తే హైదరాబాద్ : తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఉదయం శ్రీ రేణుక ఎల్లమ్మ స్థిర యంత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించి అనంతరం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వేద బ్రాహ్మణులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు . అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గ్రామ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు పెద్ది శశిధర్ శర్మ, త్రిదండపాణి సింహాద్రి ,కిషోర్, హరిదాసు, పాంగల బాలకృష్ణ , సోక్కుల పాపిరెడ్డి, కుంభం వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గౌరీనాథ్, గురు శ్రీశైలం, రాళ్ల బండి సుగ్రీవ చారి, జాగిల్లపురం సతీష్, గుంటి శ్రీశైలం, జూపల్లి రాంనర్సయ్య, జూపల్లి శ్రీనివాస్, భూశెట్టి అశోక్, రాళ్ల బండి భార్గవాచారి, జూపల్లి కనకరాజు, దేశపాండ్య బాలయ్య, అల్వాల నరసింహులు, అల్వాల వెంకటేష్, పాంగల బాలస్వామి, రామచంద్రం, ఫతేపురం మహేందర్, గుంటి కృష్ణ, దాసరి గురువయ్య, జూపల్లి పాండు పాల్గొన్నారు.

# బొత్త వెంకటేశం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



నమస్తే హైదరాబాద్ : తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన తుప్పుడు నరసయ్య మరణించడంతో ఆయన కుటుంబానికి బొత్త వెంకటేశం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాప పెద్ద గొల్ల కృష్ణయ్య, ఆలేటి శ్రీశైలం, సిరిగిరి నరసయ్య, ఆవుల చంద్రయ్య ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలి. జోగు అంజన్న

నమస్తే హైదరాబాద్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన తొలి, మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి 25వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలంతో పాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఉద్యమకారులను ఆదుకోవాలని పత్రికా సమావేశం ద్వారా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, జిల్లా సంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, బత్తిని రవీందర్, ఈతాప మల్లేశం,కన్నె కంటి శ్రీనివాసచారి, ఎక్కలదేవి శ్రీనివాస్, కొండూరు సత్తయ్య, ఎదురుగట్ల రాములు, నాగేల్లి రాములు, ఎం. యాదమ్మ, సిహెచ్ అనిత, ఎం పద్మ, పి.కవిత, శోభ, పద్మ తదితరులు పాల్గొన్నారు.




# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన కొడారి లతా మల్లేష్



నమస్తే హైదరాబాద్ : తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మేకల కొమరమ్మ మరణించడంతో ఆమె కుటుంబానికి కొడారి లతా మల్లేష్ 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తోడేటి వెంకటేష్, శంకరయ్య, రఘు, గుంటి మల్లయ్య, చంద్రకాంత్ రావు, గుంటి మహేష్, పిడుగు జంగయ్య, ఆనంద్ చారి, పిడుగు బాను ,శ్రీను, బండారి మహేష్, పోచమ్మ, భారతమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నమస్తే హైదరాబాద్ : మండల కేంద్రం ఆవాస గ్రామమైన మల్లేపల్లి కి చెందిన స్థానిక గ్రామపంచాయతీ కార్మికుడు పల్లెర్ల యాదయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందదాంతో మృతుడి కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు ఐటిపాముల రవీంద్ర సౌజన్యంతో 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల సుధాకర్, పల్లెర్ల రామచంద్రం, పనుమటి కిషన్, పల్లెర్ల గణేష్, పల్లెర్ల మత్స్యగిరి, పల్లెర్ల సహదేవ్, పల్లెర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట పట్టణం లో పదవ తరగతి 1993 పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం




నమస్తే హైదరాబాద్ : యాదగిరిగుట్ట పట్టణం మున్నూర్ కాపు ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాలు మాట్లాడుతూ 1993 బ్యాచ్ విద్యార్థులను చూస్తే ఎంతో ఆనందంగా వుంది తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ఎంతో వున్నతి స్థితికి చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు మీ పిల్లలు కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అన్నారు చదువు ఎప్పటికీ అయినా ఉపయోగపడుతుంది చదువు లేకపోతే మనిషి జీవితం వృధా అవుతుంది విద్యార్థి క్రమశిక్షణ తో చదువుతో ముందడుగు పడుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భువనగిరి శ్రీనివాస్ తాళ్లపల్లి నాగారాజు కోడూరి రాజు కాశీ మల్లేష్ ఆరుట్ల కిషోర్ మిర్యాల దుర్గాప్రసాద్ పందరి డాక్టర్ నరసింహ అన్నందాస్ సీతారాం సంజీవ మౌలాలి అజయ్ శ్రీధర్ సురేష్ కొన్నె వెంకటేష్ నాగరాజు నీల పోశెట్టి ఆరే శ్రీధర్ సుడుగు శ్రీనివాస్ రెడ్డి చిత్తర్ల కృష్ణ నరేందర్ నరసింహ నవీన్ బలరాజ్ విద్యార్థినిలు నాగమణి భానులత తదితరులు పాల్గొన్నారు

# మతోన్మాద, దోపిడీ దారులకు కొమ్ముకాస్తున్న బిజెపి సర్కార్

## ఎర్రజెండాతోనే శ్రామిక వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయం సాధ్యం




నమస్తే హైదరాబాద్ : కేంద్రంలోని బిజెపి సర్కార్ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ, పెత్తందారులు, దోపిడీదారులకు కొమ్ముకాస్తున్నట్లు సిపిఎం జిల్లా బాధ్యులు చుక్కా రాములు పేర్కొన్నారు. డిసెంబర్ లో జరగనున్న జిల్లా మహాసభల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎర్రజెండాతోనే శ్రామిక రాజ్యం, సామాజిక న్యాయం సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఎర్రజెండా సత్తా చాటగా, రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటంతో నిజాం నవాబును ఎదిరించిన ఘనత దక్కించుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా దేశంలో పెట్టుబడుదారులైన అంబానీ, ఆదానీలకు కొమ్ముకాస్తూ దేశ సంపదను కట్టబెడుతుండగా, చైతన్యంతోనే కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. అయితే స్వాతంత్ర ఉద్యమంలో మతోన్మాద శక్తులు ఎలాంటి పోరాటం చేయలేదని, బిజెపి, ఆర్ఎస్ఎస్ పాల్గొన్న దాఖలాలు లేవని, దేశాన్ని కులాలు, మతాలు, ప్రాంతాల పేరిట విభజిస్తూ లబ్ధి పొందుతోందని విమర్శించారు. పార్లమెంటులో మెజారిటీ స్థానాలు లేనప్పటికీ చంద్రబాబు, నితీష్ కుమార్ మద్దతుతో రాజ్యమేలుతుండగా, ఎన్నికల ప్రక్రియ పూర్తికాకముందే 400 స్థానాలు దాటుతున్నట్లు ప్రకటించిన నరేంద్ర మోడీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పినట్లు వివరించారు. డిసెంబర్ 2న గజ్వేల్ లో జరిగే సిద్దిపేట జిల్లా మహాసభలను కార్మిక, కర్షక, రైతాంగ పోరాట యోధులు పాల్గొని విజయవంతం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆముదాల వెంకట్ రెడ్డి, సందెబోయిన ఎల్లయ్య, యాదవ రెడ్డి, రంగారెడ్డి, శశిధర్, బండ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వాకింగ్ బెనిఫిట్స్.



ఆధునిక జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా మన ఆరోగ్యం అనేక విధాలుగా ప్రభావితమవుతుంది. దీని కారణంగా పిల్లలు చిన్నతనం నుండి తరచుగా అనారోగ్యానికి గురవుతున్నారు. వీటిలో గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయి. తదనంతరం కడుపునొప్పి, ఫ్యాటీ లివర్, శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడం, ఊబకాయం వంటి సమస్యలు కూడా వస్తాయి. ఈరోజుల్లో పని భారం వల్ల చాలా మంది ఇంటి బయట ఎక్కడికీ వెళ్లడం లేదు. అందువల్ల శరీరాన్ని చురుకుగా ఉంచాలనే కోరిక ఉండదు.వ్యాయామం చేయలేకపోయినా, పరుగెత్తకపోయినా కొన్ని నిమిషాలు నడవడం వల్ల మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. నడకకు ఎక్కువ శ్రమ లేదా సమయం అవసరం లేదు. నడక మన శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మన మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ప్రతిరోజూ 30 నిమిషాలు వాకింగ్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.బరువు తగ్గడం: జిమ్‌కి వెళ్లి బరువులు ఎత్తలేకపోయినా.. ప్రతిరోజూ కొన్ని నిమిషాలు నడవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. అందువలన మన శరీరంలోని అదనపు కొవ్వు తగ్గుతుంది. శరీర బరువు కూడా తగ్గుతుంది. నడక మన జీవక్రియను పెంచడం ద్వారా మన జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది.

గుండె ఆరోగ్యం: రోజూ 30 నిమిషాల పాటు నడవడం వల్ల పక్షవాతం, అధిక రక్తపోటు, టైప్ 2 మధుమేహం, గుండె జబ్బులు మొదలైన అనేక వ్యాధుల నుండి మనల్ని రక్షించుకోవచ్చు. అలాగే నడక గుండెకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. అలాగే దయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఎముకలను బలపరుస్తుంది: ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడవడం వల్ల మన ఎముకలు దృఢంగా మారడంతో పాటు కండరాలు బలపడతాయి. కండరాల తిమ్మిరి, ఎముకల నొప్పులు, కీళ్లనొప్పులు వంటి సమస్యలకు నివారణలు లేవు. కానీ రోజూ వాకింగ్ చేయడం వల్ల దీన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు. కీళ్ల నొప్పులతో బాధపడేవారు వైద్యుల సలహా మేరకు రోజూ నడవాలి.

శక్తి స్థాయి: నడక వల్ల శరీరంలో శక్తి పెరుగుతుంది. రోజువారీ జీవితంలో అల్పాహారం తర్వాత పనికి వెళ్లడం, రొటీన్ పని చేసి నిద్రపోవడం చాలా అనర్థాలను తెస్తుంది. అందువలన శరీరం నిష్క్రియాత్మకత మిమ్మల్ని శక్తిని కోల్పోయేలా చేస్తుంది. దీనికి విరుద్ధంగా ఇది నడకకు శక్తినివ్వడమే కాకుండా ఉల్లాసాన్ని కూడా ఇస్తుంది.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: వైరల్ ఫ్లూతో సహా తరచుగా వ్యాధులతో బాధపడేవారిలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉందని దీని అర్థం. ఒక వ్యక్తి నిరంతరం బలహీనమైన రోగనిరోధక వ్యవస్థతో బాధపడుతుంటే, అది వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలను పెంచుతుంది. అలా ప్రతిరోజూ కొన్ని నిమిషాలు నడవడం వల్ల మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవచ్చు.

మధుమేహం: రోజూ ఉదయం కనీసం 30 నిమిషాల పాటు నడవడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుంది. మీకు డయాబెటిక్ ఉన్నప్పటికీ మంచి ఆహారాన్ని తీసుకోవడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు.

రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడే వారు ప్రతిరోజూ ఉదయం 30 నిమిషాల పాటు నడవడం ఎంతో మేలంటున్నారు నిపుణులు. ఇది రక్తపోటును అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది.

ఒత్తిడిని తగ్గిస్తుంది: ఇతర రకాల వ్యాయామాల మాదిరిగా కాకుండా, నడక మానసిక ఆరోగ్యానికి మంచిది. రోజూ వాకింగ్ చేయడం వల్ల మీ మనసుకు విశ్రాంతినిచ్చి ఒత్తిడిని తగ్గించుకోవచ్చు.

# మూడు దశాబ్దాలుగా సమాజంలోని సామాజిక రుగ్మతల నిర్మూలనకు...

- పిల్లల హక్కుల రక్షణ, నాణ్యమైన విద్య కోసం....
- మహిళలకు, వికలాంగులకు...
- వయోవృద్ధులకు మనోధైర్యం కలిగిస్తూ, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకు ...
- “మహాత్మా జ్యోతిభా పూలే జాతీయ అవార్డు” తో కొడారి వెంకటేష్ ను సత్కరించిన బహుజన సాహిత్య అకాడమీ...




**నమస్తే హైదరాబాద్ :**
మూడు దశాబ్దాలుగా సమాజంలోని సామాజిక రుగ్మతల నిర్మూలనకు, పిల్లల హక్కుల రక్షణ, నాణ్యమైన విద్య కోసం, మహిళలకు, వికలాంగులకు, వయోవృద్ధులకు మనోధైర్యం కలిగిస్తూ, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకు “మహాత్మా జ్యోతిభా పూలే జాతీయ అవార్డు” రావడం ఎంతో ఆనందంగా ఉందని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని షోయబుల్లాఖాన్ హాల్లో “బహుజన సాహిత్య అకాడమీ” తెలంగాణ రాష్ట్ర ఏడవ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సినీ గేయ రచయిత, మౌనశ్రీ మల్లిక్ చేతులమీదుగా “మహాత్మా జ్యోతిభా పూలే జాతీయ పురస్కారం” అందుకున్న కొడారి వెంకటేష్ మీడియాతో మాట్లాడారు. సామాజిక విప్లవకారుడు “మహాత్మా జ్యోతిరావు పూలే “ ఆలోచనలు ఆశయాల కోసం పనిచేస్తున్న తనకు మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ అవార్డు రావడం తో సామాజిక బాధ్యత మరింత పెరిగిందని ఆయన అన్నారు. నేడు సైన్స్ ఎంతో అభివృద్ధి చెందినా, ఆదునిక సమాజంలో బాణామతి, చేతబడి లాంటి మూఢనమ్మకాలు ఉండడం విచారకరమని ఆయన అన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన కోసం చట్టం రావాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారుల సంఘం బాధ్యునిగా నిత్యం దోపిడీకి, కల్తీకి గురవుతున్న వినియోగదారులను చైతన్యం చేస్తున్నాని ఆయన తెలిపారు. యువతీయువకుల కోసం స్వయం ఉపాధి అవకాశాలపై వారికి అవగాహన కల్పిస్తూ, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఫథకాల పై సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళలకు, వికలాంగులకు, వయోవృద్ధులకు అండగా ఉంటూ వారి హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దళిత బహుజనుల హక్కుల పరిరక్షణ కోసం , వారి సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. ప్రపంచ మేథావి,భారత రాజ్యాంగ నిర్మాత , రిజర్వ్ బ్యాంక్ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో కరెన్సీ నోట్ల పై ముద్రించాలనే ఉద్యమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తన సామాజిక సేవలను గుర్తించిన “బహుజన సాహిత్య అకాడమీ” జాతీయ కమిటీ చైర్మన్ నల్లా రాదాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. సుబ్రహ్మణ్యన్, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు ఎన్.డి వెంకాయమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర బాధ్యులు ఎన. ఫణి కుమార్ అధ్యక్షులు ఎం ఎం గౌతమ్, రాష్ట్ర కమిటీ సభ్యులకు మరియు జాతీయ అవార్డుల ఎంపిక కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ మహ్మద్ షానూర్ బాబా, సభ్యులు మైలారం జంగయ్య, ననుబాల మల్లయ్య యాదవ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నవంబర్ 5వ తేదీన దోతిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం మండల మహాసభను జయప్రదం చేయండి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు



**నమస్తే హైదరాబాద్ :**
నవంబర్ 5వ తేదీన భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం మండల 8వ మహాసభలో పార్టీ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. ఆదివారం మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షతన జరుగగా ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, మార్కెట్ సౌకర్యం కల్పించాలని, పండిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని, ఈ ప్రాంతంలో ధాన్యం కొనుగోలు ఏ గ్రేడ్ కిందనే కొనుగోలు చేయాలని, తూకంలో జరుగుతున్న రైస్ మిల్లులో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించాలని రైతాంగానికి అండగా ఉండి సమరశీల పోరాటాలు నిర్వహించింది సిపిఎం పార్టీని తెలియజేశారు. మూసి జలవిష కాలుష్యాన్ని అరికట్టి ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని ప్రజలను కదిలించి పాదయాత్రలు నిర్వహించింది సిపిఎం మని అన్నారు. పిల్లాయిపల్లి కాలువను పూర్తిస్థాయిలో పూర్తిచేసి చౌటుప్పల్ ప్రాంతం వరకు సాగునీరు అందించాలని పోరాడిందని, ఇంకా వృత్తిదారుల పక్షాన, వ్యవసాయ కూలీలు, ఉపాధి కార్మికుల పక్షాన, సంఘటిత సంఘటిత కార్మికుల పక్షాన, విద్యార్థి యువకుల సమస్యల పైన, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విద్యా, వైద్యం, ఉపాధి కోసం కూడా పోరాటాలు నిర్వహించామని ఈ మహాసభల సందర్భంగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకుని మండల సమగ్ర అభివృద్ధి కోసం తీసుకో పోరాటాల గురించి ఈ మహాసభలో చర్చించబోతున్నామని నర్సింహ తెలియజేశారు. ఈ మహాసభలను పోచంపల్లి ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో ఉన్న సిపిఎం పార్టీ సభ్యులందరూ పాల్గొనాలని తెలియజేశారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు జంగయ్య, కలుకూరి బిక్షపతి, బొడ్డు కిషన్ , పత్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సెహ్వాగ్‌పై సంచలన ఆరోపణలు చేసిన ఆస్ట్రేలియా క్రికెటర్




నిజానికి ప్రతి ఐపీఎల్ సీజన్‌లోనూ ఒకదాని తర్వాత ఒకటి వివాదాలు తలెత్తుతూనే ఉంటాయి. అయితే ఆ వివాదాలు ఎక్కువ కాలం ఉండవు. కాగా, ఐపీఎల్ టోర్నీ సందర్భంగా ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్ వెల్ తన ఆత్మకథలో రాసుకున్న ఓ ఘటన ఇప్పుడు కొత్త వివాదానికి తెర లేపింది. ప్రస్తుతం ఆర్ సీబీలో ఆడుతోన్న ‘గ్లెన్ మాక్స్‌వెల్–ది షోమ్యాన్’ పేరుతో విడుదల చేశాడు. ఈ పుస్తకంలోని కొన్ని భాగాలు ఇప్పటికే సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి, ఇందులో ఐపీఎల్ 2017 సందర్భంగా జరిగిన ఓ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళితే.. 2014లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ (ప్రస్తుతం పంజాబ్ కింగ్స్) జట్టులో సభ్యుడు. ఆ సమయంలో, పంజాబ్ జట్టులో అతని ప్రదర్శన ప్రారంభంలో అద్భుతంగా ఉంది. తద్వారా 2017 ఎడిషన్‌లో జట్టుకు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. అదే సీజన్‌లో పంజాబ్ మాజీ కెప్టెన్ వీరేంద్ర సెహ్వాగ్ జట్టు క్రికెట్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.అయితే ఆ ఎడిషన్‌లో, రైజింగ్ పూణె సూపర్‌జెయింట్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో పంజాబ్ కేవలం 73 పరుగులకే ఆలౌటైంది. ఆ మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఓడిపోయింది. దీంతో పంజాబ్ జట్టు కేవలం 2 పాయింట్ల తేడాతో ప్లే ఆఫ్‌లోకి ప్రవేశించే అవకాశాన్ని కోల్పోయింది. ఆ మ్యాచ్ గురించి మాక్స్‌వెల్ తన ఆత్మకథలో రాసుకున్నాడు. ‘ఆ సమయంలో నేను జట్టుకు కెప్టెన్‌గా ఉన్నందున, మ్యాచ్ ముగిసిన తర్వాత విలేకరుల సమావేశానికి వెళ్లి మీడియా నుండి ప్రశ్నలను ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నాను. కానీ సెహ్వాగ్ నన్ను ఆపి తను ప్రెస్ కాన్ఫరెన్స్‌కి వెళ్లాడు. ఇక మ్యాచ్ ముగిసిన తర్వాత టీమ్ బస్సు ఎక్కి హోటల్ కు బయలుదేరాను. కానీ అప్పటికి నన్ను టీమ్ మెయిన్ వాట్సాప్ గ్రూప్ నుండి తొలగించారు. అంతే కాదు, విలేకరుల సమావేశంలో ప్రసంగించిన సెహ్వాగ్ నాపై కోపంగా ఉండటమే కాకుండా, కెప్టెన్‌గా బాధ్యత వహించడం లేదని ఆరోపించాడని నాకు మెసేజ్‌లు రావడం మొదలయ్యాయి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..